# నెహెమ్యా 13వ అధ్యాయము

1 ఆ దినమందు వారు మోషే గ్రంథము జనులకు చదివి వినిపించగా అందులో - అమ్మోనీయులుగాని
మోయాబీయులుగాని దేవునియొక్క సమాజమును ఎన్నటికి చేరకూడదు. 2 వారు అన్నపానములు తీసికొని
ఇశ్రాయేలీయులకు ఎదురుపడక వారిని శపించుమని బిలామును ప్రోత్సాహపరచిరి. అయినను మన దేవుడు ఆ
శాపమును ఆశీర్వాదముగా మార్చెనని వ్రాయబడినట్టు కనబడెను. 3 కాగా జనులు ధర్మశాస్త్రమును వినినప్పుడు
మిశ్రజనసమూహమును ఇశ్రాయేలీయులలోనుండి వెలివేసిరి. 4 ఇంతకుముందు మనదేవుని మందిరపు గదిమీద
నిర్ణయింపబడిన యాజకుడగు ఎల్యాషీబు టోబీయాతో బంధుత్వము కలుగజేసికొని 5 నైవేద్యమును సాంబ్రాణిని
పాత్రలను గింజలలో పదియవ భాగమును క్రొత్త ద్రాక్షారసమును లేవీయులకును గాయకులకును ద్వారపాలకులకును
ఏర్పడిన నూనెను యాజకులకు తేవలసిన ప్రతిష్ఠిత వస్తువులను పూర్వము ఉంచు స్థలమునొద్ద, అతనికి ఒక
గొప్పగదిని సిద్ధముచేసియుండెను. 6 ఆ సమయములో నేను యెరూషలేములో ఉండలేదు. ఎందుకనగా బబులోను
దేశపురాజైన అర్తహషస్త యేలుబడియందు ముప్పది రెండవ సంవతరమున నేను రాజును దర్శించి కొన్నిదినములైన
తరువాత రాజునొద్ద సెలవు పుచ్చుకొని 7 యెరూషలేమనకు వచ్చి ఎల్యాషీబు దేవుని మందిరములో టోబీయాకు
ఒక గది యేర్పరచి చేసిన కీడంతయు తెలిసికొని 8 బహుగా దుఃఖపడి ఆ గదిలోనుండి టోబీయాయొక్క
సామాగ్రియంతయు ఆవతలపారవేసి, గదులన్నియు శుభ్రము చేయుడని ఆజ్ఞాపింపగా వారాలాగు చేసిరి. 9 పిమ్మట
మందిరపు పాత్రలను నైవద్యేపదార్థములను సాంబ్రాణిని నేక్కడికి మరల తెప్పించితిని. 10 మరియు లేవీయులకు
రావలసిని పాళ్లు వారికి అందకపోవుటచేత సేవచేయు లేవీయులును గాయకులును తమ పొలములకు పారిపోయిరని
తెలిసికొని 11 నేను అధిపతులతో పోరాడి - దేవుని మందిరమును ఎందుకు లక్ష్యపెట్టలేదని అడిగి, వారిని
సమకూర్చి తమ స్థలములలో ఉంచితిని. 12 అటు తరువాత యూదులందరును ధాన్య ద్రాక్షారసతైలములలో
పదియవ భాగమును ఖజానాలోనికి తెచ్చిరి. 13 నమ్మకముగల మనుష్యులని పేరు పొందిన షెలెమ్యా అను యాజకుని
సాదోకు అను శాస్త్రిని లేవీయులలో పెదాయాను ఖజానామీద నేను కాపరులగా నియమించితిని; వారి చేతిక్రింద
మత్తన్యా కుమారుడైన జక్కూరునకు పుట్టిన హానాను నియమింపబడెను; మరియు తమ సహోదరులకు ఆహారము
పంచిపెట్టు పనివారికి నియమింపబడెను. 14 నా దేవా, ఈ విషయములో నన్ను జ్ఞాపకముంచుకొని, నా దేవుని
మందిరమునకును దాని ఆచారముల జరుగుబాటునకును నేను చేసిన ఉపకారములను మరువకుండుము. 15 ఆ
దినములలో యూదులలో కొందరు విశ్రాంతి దినమున ద్రాక్షతొట్లను త్రొక్కుటయు, గింజలు తొట్లలో పోయుటయు,
గాడిదలమీద బరువులు మోపుటయు, ద్రాక్షారసమును ద్రాక్షపండ్లను అంజూరపు పండ్లను నానావిధములైన
బరువులను విశ్రాంతిదినమున యెరూషలేములోనికి తీసికొని వచ్చుటయు చూచి, యీ ఆహార వస్తువులను ఆ
దినమున అమ్మినవారిని గద్దించితిని. 16 తూరు దేశస్థులును కాపురముండి, యెరూషలేములోను విశ్రాంతిదినములో
యూదులకును చేపలు మొదలైన నానావిధ వస్తువులను తెచ్చి అమ్ముచుండిరి. 17 అంతట యూదుల ప్రధానుల
నేనెదురాడి - విశ్రాంతి దినమును నిర్లక్ష్యపెట్టి మీరెందుకు ఈ దుష్కార్యమును చేయుదురు? 18 మీ పితరులును
ఇట్లుచేసి దేవుని యొద్దనుండి మన మీదికిని యీ పట్టణస్థుల మీదికిని కీడు రప్పింపలేదా? అయితే మీరు

విశ్రాంతి దినమును నిర్లక్ష్యపెట్టి ఇశ్రాయేలీయుల మీదికి కోపము మరి అధికముగా రప్పించుచున్నారని చెప్పితిని. 19
మరియు విశ్రాంతిదినమునకు ముందు చీకటి పడినప్పుడు యెరూషలేము గుమ్మములను మూసివేయవలెననియు,
విశ్రాంతి దినము గడచు వరకు వాటిని తియ్యకూడదనియు నేనాజ్ఞాపించితిన మరియు విశ్రాంతి దినమున ఏ
బరువైనను లోపలికి రాకుండ గుమ్మముల యొద్ద నా పనివారిలో కొందరిని కావలియుంచితిని. 20 వర్తకులును
నానావిధములైన వస్తువులను అమ్మువారును ఒకటి రెండు మారులు యెరూషలేము అవతల బసచేసికొనగా 21
నేను వారిని గద్దించి వారితో ఇట్లంటిని – మీరు గోడచాటున ఎందుకు బసచేసికొంటిరి? మీరు ఇంకొకసారి
ఈలాగు చేసిన యెడల మిమ్మును పట్టుకొందునని చెప్పితిని; అప్పటినుండి విశ్రాంతి దినమున వారు మరి
రాలేదు. 22 అప్పుడు తమ్మును తాము పవిత్రపరచుకొనవలెననియు, విశ్రాంతి దినమును ఆచరించుటకు వచ్చి
గుమ్మములను కాచుకొనవలెననియు లేవీయులకు నేను ఆజ్ఞాపించితిని. నా దేవా, యిందును గూర్చియు నన్ను
జ్ఞాపకముంచుకొని నీ కృపాతిశయము చొప్పున నన్ను రక్షించుము. 23 ఆ దినములలో అష్డోదు అమ్మోను మోయాబు
సంబంధులై స్త్రీలను వివాహము చేసికొనిన కొందరు యూదులు నాకు కనబడిరి. 24 వారి కుమారులలో
సగముమంది అష్డోదుభాష మాటలాడువారు. వారు ఆయాభాషలు మాటలాడువారుగాని యూదుల భాషవారిలో
ఎవరికిని రాదు. 25 అంతట నేను వారితో వాదించి వారిని శపించి కొందరిని కొట్టి వారి తలవెంట్రుకలను
పెరికివేసి – మీరు వారి కుమారులకు మీ కుమార్తెలను ఇయ్యకయు, మీ కుమారులకు మీ కుమార్తెలను
పుచ్చుకొనకయు ఉండవలెనని వారిచేత దేవుని పేరట ప్రమాణము చేయించి 26 – ఇట్టి కార్యముల జరిగించి
ఇశ్రాయేలీయుల రాజైన సొలొమోను పాపము చేయలేదా? అనేక జనములలో అతనివంటి రాజు లేకపోయినను,
అతడు తన దేవునిచేత ప్రేమింపబడినవాడై ఇశ్రాయేలీయులందరి మీద రాజుగా నియమింప బడినను, అన్యస్త్రీలు
అతనిచేత సహా పాము చేయించలేదా? 27 కాగా ఇంత గొప్ప కీడు చేయునట్లును, మన దేవునికి విరోధముగా
పాపము చేయునట్లును అన్యస్త్రీలను వివాహము చేసికొనిన మీవంటివారి మాటలను మేము ఆలకింపవచ్చునా?
అని అడిగితిని. 28 ప్రధాన యాజకుడును ఎల్యాషీబు కుమారుడునైన యోయాదా కుమారులలో ఒకడు
హోరోనీయుడైన సన్బల్లటునకు అల్లుడాయెను. దానినిబట్టి నేను అతని నాయొద్దనుండి తరిమితిని. 29 నా దేవా,
వారు యాజక ధర్మమును, యాజకధర్మపు నిబంధనను, లేవీయుల నిబంధనను అపవిత్రపరచిరి గనుక వారిని
జ్ఞాపకముంచుకొనుము. 30 ఈలాగున వారు ఏ పరదేశులలోను కలియకుండ వారిని పవిత్ర పరచి, ప్రతి
యాజకుడును ప్రతి లేవీయుడును విధి ప్రకారముగా సేవ చేయునట్లు నియమించితిని. 31 మరియు కావలసి
వచ్చినప్పుడెల్ల కట్టెల అర్పణను ప్రథమ ఫలములను తీసికొని వచ్చునట్లుగా నేను నియమించితిని. నా దేవా,
మేలుకై నన్ను జ్ఞాపకముంచుకొనుము.

# Nehemiah 13

1On that day they read in the book of Moses in the audience of the people; and therein was found written, that the Ammonite and the Moabite should not come into the congregation of God for ever;

2Because they met not the children of Israel with bread and with water, but hired Balaam against them, that he should curse them: howbeit our God turned the curse into a blessing.

3Now it came to pass, when they had heard the law, that they separated from Israel all the mixed multitude.

4And before this, Eliashib the priest, having the oversight of the chamber of the house of our God, was allied unto Tobiah:

5And he had prepared for him a great chamber, where aforetime they laid the meat offerings, the frankincense, and the vessels, and the tithes of the corn, the new wine, and the oil, which was commanded to be given to the Levites, and the singers, and the porters; and the offerings of the priests.

6But in all this time was not I at Jerusalem: for in the two and thirtieth year of Artaxerxes king of Babylon came I unto the king, and after certain days obtained I leave of the king:

7And I came to Jerusalem, and understood of the evil that Eliashib did for Tobiah, in preparing him a chamber in the courts of the house of God.

8And it grieved me sore: therefore I cast forth all the household stuff to Tobiah out of the chamber.

9Then I commanded, and they cleansed the chambers: and thither brought I again the vessels of the house of God, with the meat offering and the frankincense.

10And I perceived that the portions of the Levites had not been given them: for the Levites and the singers, that did the work, were fled every one to his field.

11Then contended I with the rulers, and said, Why is the house of God forsaken? And I gathered them together, and set them in their place.

12Then brought all Judah the tithe of the corn and the new wine and the oil unto the treasuries.

13And I made treasurers over the treasuries, Shelemiah the priest, and Zadok the scribe, and of the Levites, Pedaiah: and next to them was Hanan the son of Zaccur, the son of Mattaniah: for they were counted faithful, and their office was to distribute unto their brethren.

14Remember me, O my God, concerning this, and wipe not out my good deeds that I have done for the house of my God, and for the offices thereof.

15In those days saw I in Judah some treading wine presses on the sabbath, and bringing in sheaves, and lading asses; as also wine, grapes, and figs, and all manner of burdens, which they brought into Jerusalem on the sabbath day: and I testified against them in the day wherein they sold victuals.

16There dwelt men of Tyre also therein, which brought fish, and all manner of ware, and sold on the sabbath unto the children of Judah, and in Jerusalem.

17Then I contended with the nobles of Judah, and said unto them, What evil thing is this that ye do, and profane the sabbath day?

18Did not your fathers thus, and did not our God bring all this evil upon us, and upon this city? yet ye bring more wrath upon Israel by profaning the sabbath.

19And it came to pass, that when the gates of Jerusalem began to be dark before the sabbath, I commanded that the gates should be shut, and charged that they should not be opened till after the sabbath: and some of my servants set I at the gates, that there should no burden be brought in on the sabbath day.

20So the merchants and sellers of all kind of ware lodged without Jerusalem once or twice.

21Then I testified against them, and said unto them, Why lodge ye about the wall? if ye do so again, I will lay hands on you. From that time forth came they no more on the sabbath.

22And I commanded the Levites that they should cleanse themselves, and that they should come and keep the gates, to sanctify the sabbath day. Remember me, O my God, concerning this also, and spare me according to the greatness of thy mercy.

23In those days also saw I Jews that had married wives of Ashdod, of Ammon, and of Moab:

24And their children spake half in the speech of Ashdod, and could not speak in the Jews' language, but according to the language of each people.

25And I contended with them, and cursed them, and smote certain of them, and plucked off their hair, and made them swear by God, saying, Ye shall not give your daughters unto their sons, nor take their daughters unto your sons, or for yourselves.

26Did not Solomon king of Israel sin by these things? yet among many nations was there no king like him, who was beloved of his God, and God made him king over all Israel: nevertheless even him did outlandish women cause to sin.

27Shall we then hearken unto you to do all this great evil, to transgress against our God in marrying strange wives?

28And one of the sons of Joiada, the son of Eliashib the high priest, was son in law to Sanballat the Horonite: therefore I chased him from me.

29Remember them, O my God, because they have defiled the priesthood, and the covenant of the priesthood, and of the Levites.

30Thus cleansed I them from all strangers, and appointed the wards of the priests and the Levites, every one in his business;

31And for the wood offering, at times appointed, and for the firstfruits. Remember me, O my God, for good.